క్లుప్తంగా

నేడు కేశవాపురంలో దేవర

బ్రహ్మంగారిమఠం : మండలంలోని ముడుమాల పంచాయతీ కేశవాపురం గ్రామంలో సీతారాముల దేవస్థానం ఆలయ ప్రతిష్ట అనంతరం 41 రోజుల సందర్భంగా ఆదివారం గ్రామంలో దేవర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమానికి ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఎం.రామగోవిందరెడ్డి, ఎంపీపీ సి. వీరనారాయణరెడ్డి హాజరుకానున్నారు. వీరితో పాటు మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచ్‌లు వైఎస్సార్‌సీపీ నాయకులు హాజరుకావాలని గ్రామస్తులు కోరారు.

నేడే భూమిపూజ

పోరుమామిళ్ల : బండినరవలో శ్రీ నందీశ్వర ఆలయం, 108 శివలింగాల ఏర్పాటుకు ఆదివారం భూమి పూజ నిర్వహిస్తున్నారు. అక్కడ నిర్మాణం చేయనున్న ఆలయాల సముదాయానికి స్థలాన్ని గతంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలతో పాటు నాయకులు, టీడీపీ మాజీ ఎమ్మెల్యే యువనాయకులతో పాటు నాయకులు పరిశీలించారు. దేవాదాయశాఖ మంత్రి కోటి రూపాయలు మంజూరు చేశారు. అన్ని పార్టీల నాయకుల సహకారంతో జిల్లాకే తలమానికంగా ఇక్కడ ఆలయాల నిర్మాణం జరుగనుంది. పట్టణానికి 3 కిలోమీటర్ల దూరంలో టేకూరుపేట రోడ్డులో రూపుదిద్దుకోనున్న వివిధ దేవాలయాల సముదాయం భవిష్యత్ తరాల వారికి ఓ వరంగా మారనుంది. ఈ భూమి పూజకు అచలానంద ఆశ్రమ పీఠాధిపతి విరజానందస్వామి హాజరవడమేకాక, పూజ అనంతరం ఆయన ప్రవచనం, అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ట



విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి

కలసపాడు : మండలంలోని ముద్దంవారిపల్లెలో శ్రీఅంకాలమ్మ, పోతురాజుస్వామి శిఖర కలశ మరియు ఆంజనేయస్వామి నూతన విగ్రహ ప్రతిష్ట, కుంభాషేక మహోత్సవంలో ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి, ఆయన సతీమణి తులసమ్మ, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి ఆదిత్యరెడ్డి, ఆయన సతీమణి సాహితీలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరిని మండల జెడ్పీటీసీ అంకనపెద్దగురివిరెడ్డి కుమారులు అంకన గురివిరెడ్డి, అంకనమల్లారెడ్డిలు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కె.రమణారెడ్డి, జెడ్పీటీసీ గురివిరెడ్డి, రామకృష్ణారెడ్డి, నారాయణయాదవ్, మండల కన్వీనర్ సుదర్శన్, పోరుమామిళ్ల జెడ్పీటీసీ ముత్యాలప్రసాద్, రంగసముద్రం సర్పంచ్ చిత్తారవిప్రకాష్‌రెడ్డి, టేకూరుపేట సర్పంచ్ రమణారెడ్డి, జిల్లా సెక్రటరీ యాక్టివేట్ కన్వీనర్ చిత్తారాజశేఖర్‌రెడ్డి, చిత్తాగిరిప్రణీత్‌రెడ్డి, నియోజకవర్గ ఐటీవింగ్ మధుసూదన్‌రెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షుడు సాయి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘన సత్కారం

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక యూత్ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ప్రొద్దుటూరు రెండవ అడిషనల్ జిల్లా జడ్జి కోర్టు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నూతనంగా నియమితులైన అడ్వకేట్ మార్తల సుధాకర్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మార్తల సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు బాగా కష్టపడి ప్రయోజకులుగా మారి మంచి ఉద్యోగాల్లో స్థిరపడాలని తెలిపారు. తాను కూడా విద్యార్థి దశ నుంచి వచ్చి ఇప్పుడు ప్రొద్దుటూరు కోర్టులో 35 ఏళ్లుగా లాయర్‌గా ప్రాక్టీస్ చేస్తూ 15 ఏళ్లుగా ఏపీపీగా బాధ్యతలు నిర్వహిస్తున్నానన్నారు. ప్రతి రోజు క్రికెట్ ప్రాక్టీస్ చేస్తూ ఉన్నతంగా రాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ క్రికెట్ క్లబ్ ట్రెజరర్ ఎస్.లక్ష్మిరెడ్డి, సీనియర్ క్రికెటర్ రసూల్ గౌస్, ఎంవీ రామమోహన్‌రెడ్డి, అడ్వకేట్ రమేష్, క్రికెట్ కోచ్‌లు సురేష్‌కుమార్‌రెడ్డి, బి.సుదర్శన్ రెడ్డి, శీను తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి



దేవసాని ఆదిత్యారెడ్డి

అట్లూరు : వైఎస్సార్‌సీపీ బలోపేతానికి కృషి చేస్తానని బద్వేలు నియోజకవర్గ యువ నాయకుడు దేవసాని ఆదిత్యారెడ్డి తెలిపారు. ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి తనయుడు ఆదిత్యారెడ్డికి వైఎస్సార్‌సీపీ రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేయడంతో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మా తండ్రి అడుగుజాడలలో నడుచుకుంటూ పార్టీ పెద్దల ఆదేశాలు తూచా తప్పకుండా పాటిస్తానన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్‌రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా, కడప మేయర్ సురేష్‌బాబు, బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ సుధలకు కృతజ్ఞతలు తెలిపారు.

యార్డు పనులు పూర్తి చేయాలి

పోరుమామిళ్ల : మండలంలోని పుల్లివీడు వద్ద అసంపూర్ణంగా ఆగిపోయిన మార్కెట్ యార్డు పనులు పూర్తి చేసి రైతులకు అందించాలని సీపీఐ నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం సీపీఐ ఏరియా కార్యదర్శి మస్తాన్, మండల కార్యదర్శి రవి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ పాలనలో ఆరు ఎకరాల్లో రూ.3 కోట్లతో మార్కెట్ యార్డు ఏర్పాటు చేయుటకు మొదలు పెట్టిన పనులు చివరి దశలో ఆగిపోయాయన్నారు.

ఇంటర్ పరీక్షా ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రొద్దుటూరు కల్చరల్ : పట్టణంలోని పలు జూనియర్ కళాశాలల విద్యార్థులు శనివారం విడుదలైన ఇంటర్ పరీక్షా ఫలితాల్లో ప్రతిభకనబరిచారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయా కళాశాలల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

శ్రీవిద్య జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ



ప్రతిభకనబరిచిన విద్యార్థులు శ్రీవిద్య జూనియర్ కళాశాల యాజమాన్యం

స్థానిక శ్రీవిద్య జూనియర్ కళాశాల విద్యార్థులు సీనియర్ ఎంపీసీలో 1000 మార్కులకు గీతాంజలి 991, తేజశ్వని 990, నస్రీన్ 988, ముష్కాన్, లిఖిత, నవాల్ 987, సాహితి, సనా, నాగగాయత్రి 985, సీనియర్ బైపీసీలో సఫియా 990, నస్రిన్, రహమతున్నీసా, ముయిజ్ 981, జూనియర్ ఎంపీసీలో 470 మార్కులకు గణేష్, మునిచందన 466, హర్షవర్ధన్, సుమయ సుల్తాన 465, పూజిత, పుష్పలత, నీరజ 464 మార్కులు సాధించారు. వీరిని కళాశాల ప్రిన్సిపాల్ రమణరావు, డైరెక్టర్లు శ్రీకాంత్ కమార్‌రెడ్డి, రామమోహన్, అధ్యాపకులు అభినందించారు.

అభ్యాస్ జూనియర్ కళాశాల..



విద్యార్థులతో అభ్యాస్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ బచ్చల ప్రతాప్, ప్రిన్సిపాల్, అధ్యాపకులు

స్థానిక అభ్యాస్ జూనియర్ కళాశాల విద్యార్థులు సీనియర్ ఎంపీసీలో అరవింద్, ప్రసన్న లక్ష్మి, జయహంసిక 990, చైతన్యకుమార్, నాగతన్మయి 988, హారిక 967, మానస 946, బైపీసీలో హరిచందన 982, జూనియర్ ఎంపీసీలో కుషాలిని 466, గురిదివ్య 464, సూర్యాంజలి, భవ్యసాయిశ్రీ 963, సతీష్‌రెడ్డి 460 మార్కులు సాధించారు. వీరిని కళాశాల కరస్పాండెంట్ బచ్చల ప్రతాప్, ప్రిన్సిపాల్ జగదీశ్వరరెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

దీప్తి జూనియర్ కళాశాల..

స్థానిక దీప్తి జూనియర్ కళాశాల విద్యార్థులు సీనియర్ ఎంపీసీలో వెంకట జశ్వంత్ 984, మహిధర్‌రెడ్డి 983, వెంకటలక్ష్మి 982, హారిణి 981, ఇమాంబీ 980, బైపీసీలో ఆహిల్ రషీద్ 964, సంతోష్‌కు



ప్రతిభకనబరిచిన విద్యార్థులు దీప్తి జూనియర్ కళాశాల యాజమాన్యం

మార్ 957, సుకీర్తిరెడ్డి, నవాజ్ 952, జూనియర్ ఎంపీసీలో సాన్విరెడ్డి 465, నాగవనజ, రేణిశ్రీ రెడ్డి, వర్షిణి, హఫ్సా అంజుమ్, సాల్మ 464, బైపీసీలో పావని, సవియ 433, బుష్రా రయాన్ 432, అయిషా 422 మార్కులు సాధించారు. వీరిని కళాశాల ప్రిన్సిపాల్ సుదర్శన్‌రెడ్డి, డైరెక్టర్లు సునీల్ బాబు, బాలసుబ్బారెడ్డి, శ్రీనివాసులరెడ్డి అభినందించారు.

విజ్ఞాన్ బాలికల జూనియర్ కళాశాల..



విద్యార్థులతో విజ్ఞాన్ బాలికల జూనియర్ కళాశాల యాజమాన్యం

స్థానిక విజ్ఞాన్ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో మునిస్పందన 466, ఆయేషా ఖాన్ 464, బైపీసీలో రాలియబష్టి 440, అర్షియా 422, సీఈసీలో ఫాజియా 474, ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో సాదియ 990, ఆయేషా 984, చాను 976, సీఈసీలో వసీమ సుల్తాన 948, కరష్మా 941 మార్కులు సాధించారు. వీరిని కరస్పాండెంట్ అలీ అక్బర్, డైరెక్టర్ సుదర్శన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ఖాజామొయినుద్దీన్, అధ్యాపకులు అభినందించారు.

భావన జూనియర్ కళాశాల



కమాల్ బాషా



లక్ష్మీదీపిక

స్థానిక భావన జూనియర్ కళాశాల విద్యార్థులు ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో వీరగణేష్ 989, కమాల్ బాషా 986, జూనియర్ ఎంపీసీలో లక్ష్మీదీపిక 464, భార్గవి 462 మార్కులు సాధించారు. వీరిని కరస్పాండెంట్ రాజారెడ్డి, ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యశర్మ, డైరెక్టర్ షమీవుల్లా, అధ్యాపకుడు నరసింహారెడ్డి అభినందించారు.

మాస్టర్స్ జూనియర్ కళాశాల

స్థానిక మాస్టర్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు



ప్రతిభకనబరిచిన విద్యార్థులతో మాస్టర్స్ జూనియర్ కళాశాల యాజమాన్యం

ప్రథమ సంవత్సరం ఇంటర్ ఎంఈసీ, సీఈసీలలో లిఖిత్ ఫణితేజ 489, ముబిన్ ఫర్హత్ 479, లిఖిత 476, ముని చరణ్ 473, ద్వితీయ సంవత్సరం ఎంఈసీ, సీఈసీలలో సాయిశ్రీ రక్షిత 980, నాగధనుశ్రీ 960, అబ్దుల్ హమీద్ 948, చైతన్య, సానియా తబస్సుమ్ 947 మార్కులు సాధించారు. వీరిని ప్రిన్సిపాల్ మునిభాస్కర్‌రెడ్డి, డైరెక్టర్లు సంజీవరాయుడు, చంద్రశేఖర్‌రెడ్డి, మునిశ్రీనివాసరెడ్డి, శర్మ, అధ్యాపకులు అభినందించారు.

శారద జూనియర్ కళాశాల



ప్రతిభచూపిన విద్యార్థులతో శారద జూనియర్ కళాశాల యాజమాన్యం

స్థానిక శారద జూనియర్ కళాశాల విద్యార్థులు జూనియర్ ఎంపీసీలో భవాని 450, ఎంఈసీలో గీతిక 483, హెచ్ఈసీలో రోషిణి 482, అయేషా 477, బైపీసీలో జ్యోతిర్మయి 413, గురు సందీప్ 400 మార్కులు సాధించారు. వీరిని ప్రిన్సిపాల్ దుర్గాభవాని, కరస్పాండెంట్ సురేష్‌బాబు అభినందించారు.

శ్రీగీతం జూనియర్ కళాశాల



అతిక అంజుమ్

స్థానిక శ్రీగీతం జూనియర్ కళాశాల విద్యార్థులు సీనియర్ ఇంటర్‌లో అతిక అంజుమ్ 979, సీనియర్ బైపీసీలో అక్సా ఫిర్దోష్ 970, జూనియర్ ఎంపీసీలో శ్రీజ 464, వెంకట చంద్రిక 460, జూనియర్ బైపీసీలో ఎస్.ఫిర్దోష్ 434, కరుణ 429, సీఈసీలో సంయుక్త 463 మార్కులు సాధించారు. వీరిని కళాశాల యాజమాన్యం దశరథరామిరెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, రామమనోహర్‌రెడ్డి, కృష్ణమూర్తి, లోకేష్, రమేష్, అధ్యాపకులు అభినందించారు.

పేస్ జూనియర్ కాలేజీ



జి.మహమ్మద్ సాహిల్



ఎస్.అఖిల్ రూహి

స్థానిక పేస్ ఐఐటీ అండ్ మెడికల్ టాప్ మైండ్ జూనియర్ కాలేజీ విద్యార్థులు ప్రతిభ చూపించారు. ఎంపీసీ విభాగంలో జి.మహమ్మద్ సాహిల్ 465, టి బాబా ఫక్రుద్దీన్ 462, అర్షద్ అహ్మద్ 460 మార్కులతో మెరిశారు. అలాగే బైపీసీ విభాగంలో ఎస్ అఖిల రూహి 433, హుమీరా 416, ఫైజా షిరీన్ 410 మార్కులు సాధించారు. విద్యార్థులకు పేస్ ఐఐటీ అండ్ మెడికల్ అకాడమి టీం అభినందనలు తెలిపారు.

గురుకుల పాఠశాల కళాశాల విద్యార్థుల ప్రతిభ

బ్రహ్మంగారిమఠం : స్థానిక డా.బీఆర్ అంబేడ్కర్ గురుకుల కళాశాలకు చెందిన విద్యార్థులు ఇంటర్ ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరుడు తెలిపారు. ఫస్టియర్‌లో 93 శాతం, సెకెండియర్‌లో 100 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు కాలేజీ ప్రిన్సిపాల్, అధ్యాపకులు ఘనంగా సత్కరించారు.

ఇంటర్‌లో గురుకుల విద్యార్థినుల సత్తా



వెంకట నాగపావని



డి.వసంత

రాజుపాలెం : మండలంలోని వెల్లాల గ్రామంలోని గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినులు ఇంటర్మీడియేట్‌లో ప్రతిభ చూపినట్లు ఆపాఠశాల ప్రిన్సిపాల్ తులశమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె గురువారం మాట్లాడుతూ ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 74 మంది విద్యార్థినులకు 72 మంది పాసయ్యారని చెప్పారు. అత్యధికంగా 1000కి 963 మార్కులు టి.వెంకట నాగపావని, సి.హరితకు 931 వచ్చాయని తెలిపారు. అలాగే మొదటి సంవత్సరంలో 74 మంది పరీక్షలు రాయగా 65 మంది పాసయ్యారని, అందులో డి.వసంత 443, తేజస్విని 431 వచ్చాయన్నారు.

నారాయణ కాలేజీ ప్రతిభ



అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినిని అభినందిస్తున్న నారాయణ కళాశాల ప్రిన్సిపాల్

ప్రొద్దుటూరు : స్థానిక నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రతిభ సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎం.రాఘవరెడ్డి తెలిపారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో కె.వాత్సల్య 466, కె.సుఫియాన్, కె.షేక్ నఫీసా 465 మార్కులు చొప్పున, ఎం.విఘ్నేష్ భార్గవ్ 464, బైపీసీ విభాగంలో ఎస్.పరమేశ్వర్‌రెడ్డి, పి.లక్ష్మీ జాహ్నవి 434 మార్కులు చొప్పున, జి.అమృత 433, సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో డి.ప్రణయ్ సాయి 984, కె.నందిని 981, బైపీసీలో ఎస్.ఫిర్దోష్ 986 మార్కులు సాధించారన్నారు. ఈ సందర్భంగా డీజీఎం రామమోహన్‌రెడ్డి, కోర్ డీన్ చంద్రకిశోర్‌రెడ్డి, డీన్ కె.బాలవెంకటరెడ్డి, ఏజీఎం మహేశ్వర రెడ్డి విద్యార్థులను అభినందించారు.

ఇంటర్‌లో సత్తా చాటిన కస్తూర్బా విద్యార్థినులు



సి.సువర్ణ



బి.వెంకట కావ్య



ఆర్.శిరీష

దువ్వూరు : మండలంలోని పుల్లారెడ్డిపేట కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థినులు శనివారం విడుదలైన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో సత్తా చాటి ప్రథమ స్థానంలో నిలిచారని పాఠశాల ప్రత్యేక అధికారి మల్లీశ్వరి తెలిపారు. ఇంటర్ రెండో సంవత్సరం పరీక్షల్లో 22 మంది విద్యార్థినులు పరీక్షలు రాగా 22 మంది పాసై 100 శాతం ఉత్తీర్ణత సాధించారని ఆమె పేర్కొన్నారు. సీనియర్ ఇంటర్‌లో సి.సువర్ణ 1000కి 955, బి.వెంకటకావ్య 945, ఆర్.శిరీష 934 మార్కులు సాధించారని వివరించారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 30 మంది విద్యార్థినులు పరీక్షలు రాయగా 25 మంది పాసై 83.3 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థినులను ప్రత్యేక అధికారి మల్లీశ్వరితోపాటు అధ్యాపకులు అభినందించారు.

ఇంటర్ ఫలితాల్లో కస్తూర్బా విద్యార్థుల ప్రతిభ



కె.శిరీష



డి.పూజిత

చాపాడు : ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంకు చెందిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు స్పెషలాఫీసర్ నాగలక్ష్మీ తెలిపారు. ఇంటర్ ఫస్టియర్‌లో ఎంపీసీలో కె.శిరీష 470కి 436 మార్కులు, ఇంటర్ సెకండియర్ డి.పూజిత 1000కి 878 మార్కులు సాధించారు. ఫస్టియర్‌లో 32 మంది పరీక్ష రాయగా 27 మంది, సెకండియర్‌లో 21 మంది పరీక్ష రాయగా 19 మంది ఉత్తీర్ణత సాధించినట్లు స్పెషలాఫీసర్ తెలియజేశారు. కస్తూర్బా విద్యార్థినిలు సాధించిన ఫలతాల పట్ల ఎంఈఓలు రవిశంకర్, వంశీకృష్ణలు హర్షం వ్యక్తం చేశారు.

చదువుతో పాటు మంచి నడవడిక అవసరం

బద్వేలు అర్బన్ : ప్రతి విద్యార్థికి చదువుతో పాటు మంచి నడవడిక అవసరమని, ఈ లక్షణమే మనిషిని ఉన్నత స్థాయిలో నిలబెడుతుందని మేజర్ ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ మేజర్ శ్రీనివాస్, 2023 సివిల్స్ ర్యాంకర్ ఎం.ఉదయ్‌కృష్ణారెడ్డిలు తెలిపారు. రాచపూడినాగభూషణం డిగ్రీ, పీజీ కళాశాల 28వ వార్షికోత్సవ వేడుకలను శనివారం కళాశాలలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యను అభ్యసించాలంటే మంచి గురువుల అవసరం ఎల్లప్పుడు ఉంటుందని అన్నారు. అనంతరం విద్యార్థులచే ప్రదర్శించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రొద్దుటూరు వెటర్నరీ కళాశాల అసోసియేట్ డీన్, ఏపీసీఏఆర్ఎల్ సీఈఓ డాక్టర్ శ్రీనివాసప్రసాద్, యోగివేమన యూనివర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య కె.ఎస్.వి.కృష్ణారావు, సెంచరీ పానెల్స్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ డి.రమేష్‌రెడ్డి, డిప్యూటీ జనరల్ మేనేజర్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రాచపూడి నాగభూషణం విద్యాసంస్థల పరిపాలనాధికారి రాచపూడిసాయిక్రిష్ణ, వేంకటేశ్వర వెటర్నరీ కళాశాల అధ్యాపకులు ఆచార్య సాయిదిలీప్‌గుప్త, పాలిటెక్నిక్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ జబ్బార్, ప్రిన్సిపల్‌లు బాల ఓబులేసు, షాహిన, కిరణ్, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ మేధావుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సంజీవయ్య

మైదుకూరు : వైఎస్సార్‌సీపీ మేధావుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మైదుకూరుకు చెందిన చొక్కం సంజీవయ్య నియమితులయ్యారు. ఆ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం ఆయనకు నియామక పత్రాన్ని అందజేసింది. ఈ సందర్భంగా చొక్కం సంజీవయ్య మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ మేధావుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తనను నియమించిన మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకంతో ఈ అవకాశాన్ని కల్పించేందుకు కృషి చేసిన మేధావుల ఫోరం అధ్యక్షుడు వై.ఈశ్వర ప్రసాద్‌రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు పోచంరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, మైదుకూరు నియోకవర్గ ఇన్‌చార్జి రఘురామిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

దళిత క్రైస్తవ విభాగం సంయుక్త కార్యదర్శిగా రవికుమార్

వైఎస్సార్‌సీపీ దళిత క్రైస్తవ విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా దువ్వూరు మండలం భీమునిపాడుకు చెందిన జేష్టాది రవికుమార్ నియమితులయ్యారు. ఆ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి నియామక పత్రం అందింది. పార్టీ ఎస్సీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉన్న రవికుమార్ సేవలను గుర్తించిన అధిష్టానం అదే విభాగం రాష్ట్ర కార్యవర్గంలో స్థానం కల్పించింది.

బెట్టింగ్ జోలికి వెళ్లొద్దు

ప్రొద్దుటూరు క్రైం : యువకులు బెట్టింగ్ జోలికి వెళ్లొద్దని రూరల్ సీఐ బాలమద్దిలేటి సూచించారు. జమ్మలమడుగు రోడ్డులోని వైఎస్సార్ విగ్రహం సమీపంలో శనివారం బెట్టింగ్ యాప్స్, ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారులకు సీఐ అవగాహన కల్పించారు. బెట్టింగ్ యాప్స్ వలలో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సీఐ తెలిపారు. క్రికెట్ పందేలు నిర్వహిస్తూ పోలీసులకు పట్టుబడితే కేసులు నమోదు చేస్తారన్నారు. కేసుల వల్ల విద్యార్థులకు భవిష్యత్‌లో ఉద్యోగాలు కూడా వచ్చే పరిస్థితి ఉండదని చెప్పారు. ప్రతి ఒక్కరూ బుద్ధిగా చదువుకోవాలన్నారు. అలాగే ట్రాఫిక్ నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలు జరగవన్నారు. హెల్మెట్ తప్పక ధరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్ఐ అరుణ్‌రెడ్డి, పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక జమ్మలమడుగు రోడ్డులోని సీఎస్ఐ చర్చి సమీపంలో మౌనిక రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ చైర్మన్ జేష్టాది రవికుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం సంస్కృతి స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి ఒంటేరు శ్రీనివాసులరెడ్డి ప్రారంభించారు. వేసవిలో బాటసారుల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ వరుణ్‌కుమార్‌రెడ్డి, పాస్టర్ సాల్మన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి దుంపలగట్టు అంకాలమ్మ జాతర

ఖాజీపేట : కోరిన కోరెక్కలు తీర్చే దైవం, గ్రామదేవతగా దుంపలగట్టు గ్రామంలో వెలసిన అంకాలమ్మను పిలుస్తుంటారు. గ్రామదేవత జాతర మహోత్సవం ఆదివారం నుంచి మొదలై గురువారంతో ముగుస్తుంది. మూడురోజుల పాటు వైభవంగా మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు జాతరను జరుపుకుంటారు. జాతర మహోత్సవానికి చిత్తురు, కర్నూలు, అనంతపురం, నుంచి పెద్ద ఎత్తున భక్తులు వచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకుంటుంటారు.

రాయలసీమలోనే పురాతన గుడి

రాయలసీమలోనే అత్యంత పురాతనమైన అమ్మవారి గుడిగా పేరుపొందింది. అమ్మవారి ఆయలయం ఏర్పడి సుమారు 130 సంవత్సరాలు పైగా అయి ఉంటుందని గ్రామస్థులు చెబుతున్నారు. వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కమిటీ వారు తాగునీరు, ఆయలయం చుట్టు ప్రదక్షణలు చేసేందుకు రహదారి నిర్మించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కమిటీ వారు అన్ని ఏర్పాట్లు చేశారు.

బోనాలతో అమ్మవారికి నైవేద్యం : అమ్మవారికి బోనాలతో నైవేద్యం పెట్టడం ఇక్కడ ప్రజలకు అనాదిగా వస్తున్న ఆనవాయితి. అమ్మవారి ఆలయం చుట్టు ప్రదక్షణలు చేసి నైవేద్యం సమర్పిస్తారు.

పాఠశాలల విలీనం వద్దే వద్దు

మైదుకూరు : మోడల్ పాఠశాలల పేరుతో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పాఠశాలలను విలీనం చేసే ప్రక్రియను ప్రభుత్వం మానుకోవాలని ఐక్య ఉపాధ్యాయ సంఘం (యూటీఎఫ్) నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని వనిపెంట జెడ్పీ హైస్కూల్‌లో శనివారం 'ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించండి' పేరుతో ముద్రించిన కరపత్రాలను యూటీఎఫ్ నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ జిల్లా సహాధ్యక్షుడు వై.రవికుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నూతన జాతీయ విద్యావిధానం 2020 పేరుతో ప్రపంచ బ్యాంక్ స్లాట్ పథకం పడగ నీడలో రాష్ట్ర విద్యారంగం పునాది బీటలు వారేలా చేస్తున్నాయని ఆరోపించారు. ప్రపంచ బ్యాంక్ విధానాలను అమలు చేయడమే ప్రధాన కర్తవ్యంగా ప్రభుత్వాలు భావిస్తున్నాయని ధ్వజమెత్తారు. అందులో భాగంగానే బలవంతంగా పాఠశాలల విలీన ప్రక్రియ, వేలాది ఉపాధ్యాయుల కుదింపు చేయాలని చూస్తున్నారని అన్నారు. వేలాది ఉపాధ్యాయ పోస్టులు మిగులుగా తేల్చడం ద్వారా డీఎస్సీ ఆగిపోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గురయ్య, యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్‌కుమార్, సుధాకర్ బాబు, శ్యామల దేవి పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణలో అక్రమంగా రూ.కోట్లు వసూలు చేశారు

- సర్పంచ్ శివచంద్రారెడ్డి కాంప్లెక్స్‌ను ఎందుకు తొలగించలేదు
- మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి



సర్పంచ్ శివచంద్రారెడ్డి కాంప్లెక్స్‌ను తొలగించకుండా నిర్మిస్తున్న కాలువను పరిశీలిస్తున్న రాచమల్లు

ప్రొద్దుటూరు : ప్రొద్దుటూరు పట్టణంలోని మైదుకూరు రోడ్డు విస్తరణకు సంబంధించి సర్పంచ్ శివచంద్రారెడ్డి అడుగుకు ఇంత చొప్పున కోట్ల రూపాయలు వసూలు చేశారని, ఇందులో ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి తనయుడు నంద్యాల కొండారెడ్డికి వాటా చెల్లించారని వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి ఆరోపించారు. ఆయన శనివారం మైదుకూరు రోడ్డు విస్తరణ పనులను పరిశీలించారు. అనంతరం రాచమల్లు మీడియాతో మాట్లాడుతూ తమ ప్రభుత్వ హయాంలో మున్సిపాలిటీ సరిహద్దు వరకు విమర్శలకు తావు లేకుండా రోడ్డు విస్తరణ పనులు చేశామని తెలిపారు. ప్రస్తుతం అందుకు భిన్నంగా ఆర్టీసీ బస్టాండ్ వద్ద నుంచి జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులు వంకరటింకరగా కొనసాగుతున్నాయని తెలిపారు.

ప్రొద్దుటూరులో ధృతరాష్ట్రుని పాలన

ప్రొద్దుటూరులో ప్రస్తుతం ధృతరాష్ట్రుని పాలన కొనసాగుతోందన్నారు. వయో భారంతో ఎమ్మెల్యే పరిపాలన సాగిస్తూ తన వారసుడైన కొండారెడ్డికి సర్వాధికారాలు కట్టబెట్టి డమ్మీగా మారిపోయారన్నారు. మైదుకూరు రోడ్డు విస్తరణకు సంబంధించి శివచంద్రారెడ్డి కొండారెడ్డితో చీకటి ఒప్పందం చేసుకున్నాడని తెలిపారు. వ్యాపారస్తులు తమ స్థలాలు పోకుండా ఉండేందుకు అడుగుకు ఇంత చొప్పున సర్పంచ్‌కు డబ్బు చెల్లించారన్నారు. ఈ పనుల్లో సుమారు రూ.3కోట్లు వసూలు చేయగా ఇందులో 70 శాతం వరకు కొండారెడ్డికి ఇచ్చి 30 శాతం సర్పంచ్ స్వాహా చేశారన్నారు. ప్రభుత్వ స్థలమైనా, ప్రైవేట్ స్థలమైనా శివచంద్రారెడ్డి చెప్పినట్లే జరుగుతోందని విమర్శించారు. ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న శివచంద్రారెడ్డి కాంప్లెక్స్‌లో 8 రూములు ఉన్నాయని తెలిపారు. సర్వే నంబర్ 154, 156–1బీలో ఉన్న ఈ స్థలానికి సంబంధించి 1976లో రోడ్డు విస్తరణ జరిగినప్పుడు ఈ స్థలానికి ప్రభుత్వం డబ్బు చెల్లించిందన్నారు. అయినా ఇప్పటి వరకు ఆ స్థలంలో కాంప్లెక్స్ కొనసాగుతోందని తెలిపారు. నిబంధనల ప్రకారం అధికారులు మార్కింగ్ ఇచ్చారని, ఆ ప్రకారం తొలగిస్తే శివచంద్రారెడ్డి షాపింగ్ కాంప్లెక్స్ వెనుకవైపున అడుగు మాత్రమే మిగులుతుందన్నారు. ఆయనే సర్పంచ్‌గా ఉండటంతో అందరిని మేనేజ్ చేసి కాంప్లెక్స్ పోకుండా చేశారని అన్నారు. రిలయన్స్ పెట్రోలు బంకు ఎదురుగా ఉన్న సావిత్రమ్మ పట్టా స్థలంలోని షాపింగ్ గదిని ఎందుకు అన్యాయంగా తొలగించారని రాచమల్లు ప్రశ్నించారు. పసుపు కుంకుమ కింద ఆమె తల్లిదండ్రులు ఇచ్చిన స్థలంతో సావిత్రమ్మ జీవనం సాగిస్తోందన్నారు. పట్టా స్థలంలోని ఆమె గదిని ఎలా తొలగించారని, శివచంద్రారెడ్డి కాంప్లెక్స్‌ను ఎందుకు తొలగించలేదన్నారు. ఎమ్మెల్యే వరద తన కుమారుడు కొండారెడిడ్డికి రూ.1000 కోట్లు సంపాదించి పెట్టాలన్న లక్ష్యంతో ఏమీ పట్టించుకోకుండా ఉన్నారన్నారు. ఇన్ని అవినీతి ఆరోపణలు ఉన్నా ఇవి బయట పెట్టకుండా చీటికి మాటికి వరదరాజులరెడ్డితోపాటు టీడీపీ ఇన్‌చార్జి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తనపై సిట్ వేయాలని కోరడం ఆశ్చర్యంగా ఉందన్నారు. గత ఎన్నికల సమయంలో మట్కా, గుట్కా, క్రికెట్ బెట్టింగ్ లాంటివాటిపై విమర్శలు చేసిన ఎమ్మెల్యే ఇప్పుడు ఎందుకు క్రికెట్ బుకీలను, మట్కా నిర్వాహకులను తన పార్టీలో చేర్చుకున్నారన్నారు. దీనిపై సిట్ వేయరా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే తనయుడు కొండారెడ్డి దౌర్జన్యంగా 5 శాతం ఎక్సెస్ రేట్‌తో కాంట్రాక్టు పనులు దక్కించుకోవడంపై ప్రభుత్వం విచారణ చేయదా అని ప్రశ్నించారు. కాంట్రాక్టు పనులు దక్కించుకునేందుకు ప్రవీణ్ కుమార్‌రెడ్డికి సైతం పర్సెంటేజీ ఇచ్చిన కొండారెడ్డిపై సిట్ విచారణ ఉండదా అని అడిగారు. తాము ఎగ్జిబిషన్ నిర్వహణకు సంబంధించి ఉచిత ప్రవేశం కల్పించామని, అయితే టీడీపీ నేతలు ఎగ్జిబిషన్‌లో రూ.40 దోశ అమ్మారని అడుగుతున్నారన్నారు. బొల్లవరం మహర్షి స్కూల్ స్థలాన్ని దక్కించుకునేందుకు ఏమి చేస్తున్నారన్నదానిపై సిట్ విచారణ ఉండదా అని ప్రశ్నించారు. నూరి, మునీర్ కుటుంబాలను పార్టీలో చేర్చుకోవడంపై ఎందుకు సిట్ విచారణ వేయలేదన్నారు. తాను రాజన్న భోజనం ఏడాదిపాటు ఉచితంగా పెట్టినందుకు అభినందించాల్సింది పోయి తక్కువ ధరకు మున్సిపాలిటీ స్థలాన్ని తీసుకున్నానని సిట్ విచారణ కోరారన్నారు. మున్సిపాలిటీ స్థలాన్ని ఉచితంగా స్వాధీనం చేసుకుని శివచంద్రారెడ్డి మజ్జిగ వ్యాపారం ఏవిధంగా చేస్తున్నారన్నారు. మైదుకూరు రోడ్డు విస్తరణకు సంబంధించి బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తానని రాచమల్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, వైస్ చైర్మన్లు ఆయిల్ మిల్ ఖాజా, పాతకోట బంగారు మునిరెడ్డి, వైఎస్సార్‌సీపీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు కల్లూరు నాగేంద్రారెడ్డి, మండల కన్వీనర్ మార్తల ఓబుళరెడ్డి, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు ద్వార్శల గురునాథరెడ్డి, ఎంపీపీ శేఖర్ యాదవ్, జెడ్పీ మాజీ కోఆప్షన్ సభ్యుడు అక్బర్ పాల్గొన్నారు.

అడుగడుగునా పోలీసుల ఆంక్షలు



మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి వెంబడి ఉన్న పోలీసులు

ప్రొద్దుటూరు : మైదుకూరు రోడ్డు విస్తరణ పనులను పరిశీలించేందుకు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి వస్తున్నారన్న విషయాన్ని తెలుసుకుని పోలీసులు అడుగడుగునా ఆంక్షలు విధించారు. రోడ్డు విస్తరణ పనుల్లో అధికార పార్టీ నాయకులు ఏక పక్షంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఫిర్యాదు చేయంతో రాచమల్లు శనివారం పనులు జరుగుతున్న ప్రాంతానికి వెళ్లారు. ముందుగానే విషయం తెలుసుకున్న పోలీసులు పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేశారు. టూటౌన్ ఎస్ఐ సదాశివయ్య సంఘటన స్థలానికి వచ్చి అక్కడ ఎవ్వరు గుంపులుగా ఉండరాదని, 144 సెక్షన్ అమలులో ఉందని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కాలువ పనులను పరిశీలిస్తుండగా గుంపులుగా, వెంబడి రావద్దని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలను పోలీసులు హెచ్చరించారు. కడప నుంచి ఏఆర్ పోలీసులు వచ్చి బస్టాండ్ పరిసరాల్లో కాపలా ఉన్నారు. పరిస్థితిని గమనించిన మాజీ ఎమ్మెల్యే సంఘటన స్థలంలో ప్రెస్‌మీట్ నిర్వహించకుండా గాంధీ పార్కు వద్ద ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రెస్‌మీట్ ఏర్పాటు చేశారు.